RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 283 | 08 మార్చి 2025 | వెల -1 | పేజీలు -8

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో

## టాటా పవర్ అనుబంధ సంస్థ, ఏపీ ప్రభుత్వం మధ్య ఎంవోయూ

ఏపీలో భారీ పెట్టుబడులకు టాటా పవర్ అనుబంధ సంస్థ ఆసక్తి

ఒప్పందంపై సంతకాలు చేసిన ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, టాటా గ్రూప్ ప్రతినిధులు

రాష్ట్రానికి రానున్న రూ.49 వేల కోట్ల పెట్టుబడులు

చంద్రబాబు విజన్ కు అనుగుణంగా ఎంవోయూ చేసుకున్నామన్న లోకేశ్

మంగళగిరి



టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (%ఖా=జూూ%) రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం ( %మీూఖ% ) కుదుర్చుకుంది. నేడు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ.49 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రానున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్స్‌ఫార్మేషన్ ను వేగవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ సీఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్, %చీ=జుణజూూా% ఎండీ కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ (విండ్ %డ% సోలార్) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే



జనసేన కండువా కప్పుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే దొరబాబు

దొరబాబుకు సాదర స్వాగతం పలికిన పవన్ కల్యాణ్

జనసేనలోకి వచ్చిన పిఠాపురం నియోజకవర్గ ఇతర వైసీపీ నేతలు

పిఠాపురం

పిఠాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పెండెం దొరబాబుకు పవన్ కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో జనసేన విప్ హరిప్రసాద్, జనసేన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా, పెండెం దొరబాబుతో పాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ఇతర వైసీపీ నేతలు కూడా జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి నాదెండ్ల మనోహర్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇవాళ జనసేనలో చేరిన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, గొల్లప్రోలు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలి వీర వెంకట సత్యనారాయణ కూడా ఉన్నారు.

## ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సీ స్థానానికి కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు



అమరావతి,

ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసన మండలి సభ్యుల (ఎమ్మెల్సీ) ఎన్నికకు కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన ఆయనతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ మరియు శాసన సభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ, శ్రీ విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. శ్రీ కొణిదెల నాగబాబు తన నామినేషన్ పత్రంతో పాటు 'బి' ఫార్ము, అఫడవిట్, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆ నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఆయనచే ప్రతిజ్ఞ చేయించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీలనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్

ఎర్రవెల్లి ఫాం హౌస్ లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం

ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు

వరంగల్ లో లక్ష మందితో సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం

వరంగల్



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు

2

## మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రజల చేతిలో ప్రభుత్వం

మనమిత్ర ద్వారా పౌరసేవలు 200 మైలురాయికి చేరిక

వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపి ప్రభుత్వం అడుగులు

అమరావతి




పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనతో ఏపి ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా

2

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్

ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు-దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి-

ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ-ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు

తెలంగాణ

2




దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే డీలిమిటేషన్

## వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న

ఊపిరితిత్తుల వ్యాధితో తన భర్త మరణించాడని రంగన్న భార్య వెల్లడి

ఇవాళ కేబినెట్ భేటీ అనంతరం, రంగన్న మృతిపై మంత్రివర్గంలో చర్చ

2

# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్

అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్... తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ అని స్పష్టం చేశారు. నేడు బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక, ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పార్టీ పుట్టి పాతికేళ్లు కావొస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో లక్ష మందితో సభ నిర్వహిద్దామని అన్నారు. త్వరలోనే సభా వేదిక స్థలాన్ని నిర్ణయిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో యావత్ తెలంగాణ సమాజానికి భాగస్వామ్యం ఉందని కేసీఆర్ అన్నారు. వరంగల్ సభ అనంతరం పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసి, కొత్త కమిటీలను నియమిస్తామని వివరించారు. పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచుతామని పేర్కొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రజల చేతిలో ప్రభుత్వం

ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి 30వతేదీన మంత్రి లోకేష్ చేతులమీదుగా దేశంలోనే తొలిసారిగా 161రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర... కేవలం 50రోజుల్లోనే 200సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించింది. ఆంధ్రప్రదేశ్లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. పౌరసేవలను సమర్థవంతంగా, సులభతరంగా అందుబాటులోకి తేవడం ద్వారా ప్రజలకు సౌలభ్యంతో పాటు పాలనలో పారదర్శకతను పెంచే లక్ష్యంతో గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేష్ మెటా ప్రతినిధులతో ఏపి ప్రభుత్వం తరపున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థుల తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం. వాట్సాప్ బిజినెస్ సర్వీస్ డెలివరీ ప్లాట్ ఫాంగా పలురకాల పౌరసేవలను ప్రజలకు అందిస్తుంది. మూడు ప్రాథమిక నమూనాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి డెలివరీ ప్లాట్ ఫాంగా వాట్సాప్ సేవలను అందించే లక్ష్యం ఏపి ప్రభుత్వం మెటాతో కుదుర్చుకున్న ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో 1).జి 2 సి (ప్రభుత్వం నుండి పౌరులకు), 2)..జి 2 సి (వ్యాపారం నుండి వినియోగదారునికి) 3)..జి 2 జి (ప్రభుత్వం నుండి ప్రభుత్వం). ఈ మేరకు తొలివిడతలో పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయి. రాబోయే వాణిజ్యరంగంలో సమర్థవంతమైన ప్రభుత్వ సర్వీస్ డెలివరీ కోసం రీ ఇంజనీరింగ్ ప్రక్రియ ద్వారా మనమిత్ర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఆ తర్వాత ప్రభుత్వశాఖల అంతర్గత కార్యకలాపాలకు సైతం దీనిని వినియోగిస్తారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఎటువంటి అవాంతరాలు లేకుండా వేగవంతంగా ప్రజలకు ప్రభుత్వసేవలు అందనున్నాయి.

## వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి

గతంలో పరిటాల హత్య కేసులోనూ సాక్షులు ఇలాగే మరణిస్తూ వచ్చారన్న చంద్రబాబు

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. రంగన్న ఊపిరితిత్తుల వ్యాధితో మరణించాడని ఆయన భార్య చెబుతున్నప్పటికీ, పలు వైపుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

ఇవాళ ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వాచ్ మన్ రంగన్న మృతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ సాక్షులు ఇదే విధంగా మరణిస్తూ వచ్చారని... ఇప్పుడు వివేకా హత్య కేసులో అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాగా, వివేకా హత్య జరిగినప్పుడు జగన్, వైఎస్ భారతిలను కారులో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించడన్న విషయం, వివేకా హత్య గురించి కారులో జగన్, భారతి మాట్లాడుకున్న మాటలను ఆ డ్రైవర్ విన్నాడని, ఆ తర్వాత అనుమానాస్పదంగా మృతి చెందాడంటూ గతంలో జరిగిన ప్రచారంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వివేకా వ్యవహారానికి సంబంధించి ఇప్పటిదాకా ఏడుగురు మరణించారని కూడా చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాను అనేకసార్లు చెబుతున్నానని గుర్తుచేశారు. కాగా, వాచ్ మన్ రంగన్న మృతి వెనుక పోలీసుల హస్తం ఉందంటూ వచ్చిన వార్తలపై డీజీపీ స్పందించారు. డీజీపీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రంగన్న మృతిలో అనుమానాలు ఉన్న మాట నిజమేనని, పోలీసుల విచారణలోనూ ఆ విషయం స్పష్టమైందని అన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్ -రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాది వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీ అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు. అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని... అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు. డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ఆదేశాలతోనే దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని అన్నారు. కేంద్రం మరో 30 ఏళ్ల పాటు డీలిమిటేషన్ ను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణ భారతదేశంలో జనాభా ఏ రీతిలో పెరుగుతుందో చూడాలన్నారు. జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

## అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు...

బి.కొత్తకోట ( **పబ్లిక్ రూల్ (ప్రతినిధి)**



మండల కేంద్రం పిటియం గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న పార్వతి సమేత వీరుపాక్షేశ్వర స్వామి ఆలయంలో ససగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో వైభవంగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో శుక్రవారం అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ఉత్సవ విగ్రహానికి సాయంత్రం సంప్రోక్షణ. పంచామృతాభిషేకం తోపాటు అన్నపూర్ణేశ్వరి హెూమం పూర్ణాహుతి తదితర పూజలను నిర్వహించారు. అయితే పిటీయం గ్రామ వాస్తవులు పూల శ్రీమతి సుభద్రమ్మ గంగుల రెడ్డి దంపతులు అన్నపూర్ణేశ్వరి విగ్రహాన్ని వితరణ చేసినట్లు ఆలయ సేవకులు ససనగరం పట్టాభి రామయ్య తెలిపారు.ఎంతో వైభవంగా జరిగిన ఈ పూజ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ ససగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు బి.కొత్తకోట ఆకుల మల్లికార్జున. శివాలయం సేవకులు తెలిపారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి....

### రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు

జగ్గంపేట ( **పబ్లిక్ రూల్ (ప్రతినిధి)**





హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జరిగిన శ్రీశ్రీదేవి శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునఃనిర్మాణం మరియు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఇతర మతాలను గౌరవిస్తూ హిందూవులందరూ కలిసికట్టుగా ఉండి, మన ధర్మాన్ని పరిరక్షించుకోవడం కోసం కృషి చేయాలని కోరారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గంలోని ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్య, వైద్యా, ఆర్థిక పరంగా వేలాదిమందికి సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, రాయపాటి గోవిందు, దేశాల నరేష్, పసల గణేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## సూరంపాలెం ప్రాజెక్ట్ నీటి ఎద్దడిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





భూపతి పాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు అనుసంధాన నీటి కాలువ మార్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

తూర్పుగోదావరి జిల్లా గోకవరం( **పబ్లిక్ రూల్ (ప్రతినిధి)**

నీటి ఎద్దడితో వెలవెలబోయిన సూరం పాలెం ప్రాజెక్టును పరిశీలించిన జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. గోకవరం మండలంలో సూరంపాలెం ఆయకట్టు పరిధిలోని పంట పొలాలు నీటి ఎద్దడితో కటకటలాడుతున్నాయి. ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయానికి నీరు అందకపోవడంతో రైతాంగమంతా ఆవేదనకు గురవడం జరిగింది. స్థానిక రైతాంగ కష్టనష్టాలపై ఎమ్మెల్యే నెహ్రూ స్వయంగా పరిశీలన చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ప్రాజెక్టులను ఆయన పరిశీలించడం జరిగింది.గంగవరం , రంపచోడవరం ఏజెన్సీ మండలాల్లో ఆయన పర్యటించారు. కారు గాని, ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని, నడవడానికి కూడా ఇబ్బందిగా ఉండే కాలవ మార్గాలను సైతం లెక్కచేయకుండా నీరు వచ్చే కాలువ మార్గాలను,వాటికున్న అడ్డంకులను అన్వేషించారు. సూరంపాలెం రిజర్వాయర్ కు నీటిని రప్పించే సాధ్యాసాధ్యాలపై ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు 18 కిలోమీటర్లు మాత్రమే దూరమని సుమారు నలుగు కోట్ల రూపాయలు వెచ్చించితే సూరంపాలెం రైతాంగానికి ఇబ్బందులు ఉండవన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. భూపతిపాలెం ఫేజ్-2 పూర్తి చేసుకోగలిగితే సూరంపాలెం రైతాంగానికి నీరు పుష్కలంగా అందుతుందన్నారు. అయితే ఇప్పుడు దాల్వా పంటను, మొక్కజొన్న పంటలను రక్షించుకోవడానికి తక్షణమే కాలువ పూడికతీత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య బోర్డు మెంబర్ కొత్తా కొండబాబు, రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు, జిల్లాస్థాయి, నియోజవర్గ, మండల స్థాయి టిడిపి, జనసేన,బిజెపి నాయకులు , స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

**విశిష్ట అతిథిగా హాజరైన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి......**

**స్వీయరక్షణకు సంబంధించి అవగాహన పెంచుకోవాలి....**

**నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ**

నర్సీపట్నం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి గారు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,









"నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. కృషి, పట్టుదలతో ముందుకెళితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. విద్యార్థినులు తమ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలి" అని సూచించారు. సమాజంలో లింగ సమానత్వం కోసం అందరూ కృషి చేయాలి. మహిళలు పురుషులతో సమానంగా అన్ని హక్కులు పొందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా వెండింగ్ మిషన్, బర్నింగ్ మిషన్ అందజేస్తానని ఆమె ప్రకటించారు. అంతేకాకుండా, నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ ఆడియో సిస్టమ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ గారు మాట్లాడుతూ, "బయటి ప్రపంచంలో, ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. స్వీయరక్షణకు సంబంధించి అవగాహన పెంచుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. నర్సీపట్నం గైనకాలజిస్ట్ డాక్టర్ పి. వందన గారు మాట్లాడుతూ, "స్త్రీలు ఆత్మస్థైర్యంతో జీవించాలి. ఆరోగ్య పరంగా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్. కృష్ణ కళాశాలలో విద్యార్థినులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.




# సమిధ సంస్థచే గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పౌష్టికాహారం పంపిణీ

రావికమతం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




యలమంచిలి కు చెందిన సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చీమలపాడు పంచాయతీ పరిధిలో గల చీమలపాడు, ములకలపల్లి, కళ్యనపులోవ, %%. జోగంపేట, తాటిపర్తి, కుంజుర్తి, డోకులంపాడు, ధర్మవరం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్, పెన్నులు, వేరుశెనక చక్కిలు, గుడ్ డే బిస్కెట్స్, సంతూర్ సబ్బులు సుమారు 460 మంది పిల్లలకు గురువారం ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా సమిధ సంస్థ కార్యదర్శి డి. వీరభద్రరావు మాట్లాడుతూ కొంతమంది దాతల సహకారంతో గిరిజన విద్యార్థులకు పంపిణీ చేయుట జరిగిందని,అదేవిధంగా కార్యక్రమం లో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో ఏవిధంగా పౌష్టికాహారం తయారుచేసుకొని తీసుకోవాలి అని మరియు వేసవిలో వచ్చే అనారోగ్య సమస్యలనుండి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత, హాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రత గురించి సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించుట జరిగిందని తెలియజేశారు. కార్యక్రమం లో స్థానిక గిరిజన సంఘ కార్యకర్త అయిన నల్లి కళ్యాణ్, మరియు సమిధ సిబ్బంది కర్రీ నాగేశ్వరరావు, అశ్వని, కిదారి లక్ష్మి, సిద్దబత్తుల లక్ష్మి లు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీ వేతన బకాయిలు తక్షణం చెల్లించాలి

## - ఈ నెల 10న చలో విజయవాడ విజయవంతం చేయాలి



రావికమతం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

10 వారాలుగా బకాయి పడ్డ ఉపాధి కూలీల వేతనాలు తక్షణమే చెల్లించాలని దీనిపై ఈనెల 12న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనకాపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం గిరిజన గ్రామాలైన కొమెర, కోట్నాబల్లి, చీమలపాడు, గదబపాలెం తదితర గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి ఉపాధి కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కూలీల చేత పనులు చేయడమే జరుగుతుంది కానీ పది వారాలుగా వేతనదారులకు డబ్బులు అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కింద స్థాయి అధికారులు ఉపాధి కూలీలమెడపై కత్తి పెట్టి బలవంతంగా పని చేయించేటప్పుడు కష్టపడి పనిచేసిన ఉపాధి కూలీలకు కూడా అదే విధంగా వేతనాలు ఎందుకు ఇప్పించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారుగా 10 వారాలకు పైగా ఉపాధి పని చేస్తే నేటికీ వేతనాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ఆయన దుయ్యబట్టారు. అలా ఇవ్వకపోవడం వలన ఉపాధి పనిని మానుకొని రాజమండ్రి, కడియం, తూర్పుగోదావరి, మురమండ,వీరవరం, అనపర్తి, ద్వారపూడి, కేశవరం, మండపేట, తదితర గ్రామాలకు వలసలు వెళ్లవలసి వస్తుందన్నారు. అంతే కాకుండా ఉపాధి కూలీలకు అవసర మయ్యే పని ముట్లు పలుగు, పార, మట్టి గిన్నెలు, మంచినీటిని సదుపాయం, టెంట్, మెడికల్ కిట్, మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి వుండగా జిల్లా అధికారులు ఆదిశగా నోచుకోలేదన్నారు. వేసవి కాలం దృష్ట్యా మండు టెండలో కూలీలు, వారి చిన్న పిల్లలు మండు తున్నా వారికి వేసవి అలవెన్స్ కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధి హామీ జిల్లా అధికారులు రాష్ట్రస్థాయి, అధికారులు, నాయకులు వద్ద అవార్డులు, గొప్పలు పొందేందుకుగాను కింద స్థాయి సిబ్బందిని సాధ్యం కానీ టార్గెట్స్, శాంక్షన్ లేని పనులు బలవంతంగా చేపించి ఆ తరువాత క్రింద స్థాయి అధికారులను పలు రకాల ఆడిట్లు ద్వారా క్రింద స్థాయి సిబ్బందిని తొలగించాలన్న కుట్ర జరుగుతుందన్నారు. క్రిందస్తాయి సిబ్బంది అందరిని బలి చేయడానికి ముఖ్య కారణం మెటీరియల్ గ్రాంట్ ఎక్కువగా రావాలంటే క్షేత్రస్థాయిలో ఎక్కువ వేజ్ పేమెంట్ జరగాలన్నారు. తద్వార ప్రజా ప్రతినిధుల వద్ద మార్కులు కొట్టేయాలన్న ఉద్దేశంతో బలి పశువులను చేయడం జరుగుతుందన్నారు. 300 రూపాయలు ఉపాధి కూలీ ఇవ్వకపోతే ఇటు కూలీల నుంచి అటు అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందికి ఒత్తిడి కలుగుతుందన్నారు. 300 రూపాయలు కూలీ చెల్లిస్తే అక్కడ పని లేకుండా ఏ విధంగా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తారని పలు రకాల ఆడిట్ ద్వారా బలి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. 300 రూపాయలకు తగ్గ మార్కింగ్ ఇస్తే వారు అంత పని చేయటం కష్టతరంగా ఉంటుందని చెప్పినప్పుడు రెండు పూటలా చేయించమని చెప్పడం చాలా దురదృష్టకరమన్నారు. క్యూబిక్ మీటర్ టాస్క్ రేటు పెంచినట్లయితే 300 రూపాయలు సులభంగా తెచ్చుకోగలరన్నారు. టార్గెట్ల ప్రకారం మీరు పని చేయకపోయినట్లయితే మిమ్మల్ని తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తూ, మనసికంగా ఇబ్బంది పెడుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి అన్నారు. అదేవిధంగా గత 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది 8 వేళ రూపాయలు జీతంతో ఏ విధంగా జీవనం సాగిస్తారు అన్నారు..గతంలో ఉపాధి కూలీలకు పలుగు, పార, గుణపం, మంచినీటి సౌకర్యం ,నీడ ,ఆయా, మెడికల్ కిట్టు మొదలగు సౌకర్యాలు కల్పించే వారన్నారు. కానీ అవి ఇప్పుడు ఎందుకు ఇవ్వటం లేదని, ఆ సొమ్ము ఇప్పుడు ఎక్కడికి వెళుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో కొన్ని వేల కోట్ల రూపాయలు ఉపాధి కూలీలకు ఇవ్వవలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, టాస్క్ రేటు పెంచి ఎండ దెబ్బ తగలకుండా వారికి 300 రూపాయలు చెల్లించాలని, ప్రతి వారం చేసిన పనికి డబ్బులు చెల్లించాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి రాజకీయ నాయకులు మరియు అధికారుల ఒత్తిళ్లు మానుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్ కు నెలకు 25 వేల రూపాయలు జీతం చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ మరణిస్తే ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగన్ కు పవన్ ను విమర్శించే స్థాయి లేదు

**జగన్మోహన్ రెడ్డి చౌకబారు విమర్శలు మానుకోవాలి.**

**పవన్ కళ్యాణ్ కు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**తండ్రి రాజకీయ వారసుడుగా మా పవన్ కళ్యాణ్ రాలేదు జగన్మోహన్ రెడ్డి**

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర**



గొలుగొండ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

పులివెందుల ఎమ్మెల్యే వైయస్.జగన్ మోహన్ రెడ్డికి జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. గురువారం గొలుగొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని ఏ స్థాయిలో ఉంచారో మీరు తెలుసుకోవాలని హితవు పలికారు. తండ్రి చనిపోతే సంతకాలు పెట్టి శవ రాజకీయాలు చేసుకొని సొంత అమ్మని,చెల్లిని రోడ్డు మీదకి తీసుకువచ్చి సొంత బాబాయిని సైతం రాజకీయంగా ఎదుర్కోలేక వారి హత్యను ఏ విధంగా బయటకు రాకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజలు మీరు ఇచ్చిన 11 స్థానాల వలన వైనాట్ అన్న మీ స్థాయి నుండి ఈరోజు ఏ స్థాయిలో ఉన్నారో గ్రహించాలని చెప్పారు. మీలాగా తండ్రి రాజకీయ వారసుడిగా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాలేదని, నిరంతరం శ్రమించి, ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని జనసేన పార్టీ పెట్టి పది సంవత్సరాలు ప్రజల్లో ఉండి ఒక్క సీటుకి పరిమితమైన ప్రజా సమస్యల మీద పోరాడుతూ ఇప్పుడు ప్రజలు మాకు ఇచ్చిన 100 శాతం స్ట్రిక్ రైట్ తో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు మేము నాంది పలుకుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సమానంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఇకనైన పవన్ కళ్యాణ్ పై చౌకబారు విమర్శలు మానుకోవాలని లేకపోతే రానున్న రోజుల్లో ఆ 11 సీట్లు కూడా రాకుండా ప్రజలే తీర్పు ఇస్తారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, తక్షణమే పవన్ కళ్యాణ్ కు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, మండల బీసీ సెల్ అధ్యక్షులు దుక్కల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రముఖులు





కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం శరభన్న పాలెం సెగ్మెంట్ కి సంబంధించి ఎంపీటీసీ లోకుల గాంధీ( బి.జె.పి) పార్టీకి అనేక సేవలు అందించారు .పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన ప్రజలు కొసం మరియు పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి .మాతో పాటు అహర్నిశలు పార్టీ కోసం ఎంతో పని చేసి ఉన్నారు అలాంటి వ్యక్తి ఈరోజు మా ముందు లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తప్పకుండా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పలుకుతూ మరియు పార్టీ సాయం చేసే దిశగా ఎమ్మెల్యే ,ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం కూడా జరుగుతా ఉంది. పార్టీ తప్పకుండా సాయం చేస్తుంది ముఖ్య అతిథులుగా సురేష్ కుమార్ రాష్ట్ర విద్యార్థి విభాగం నుండి మరియు చింతపల్లి మండల అధ్యక్షులు మోర్ రవి కొయ్యూరు మండలం జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు సంతాపం తెలియజేయడం జరిగినది.

# కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు దగ్ధమైన ఘటన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో చోటు చేసుకుంది. 216(ఏ)నెంబరు గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలా సురేష్ అనే వ్యక్తికి చెందిన కారు గ్యారేజీలో వెలుపల గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వర్కర్లు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఖరీదైన రెండు కార్లు అగ్నికి ఆహుతయాయని వాటి విలువ సుమారు ఐదు లక్షల రూపాయలు ఉంటుందని గ్యారేజ్ యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ సిబ్బంది, అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు.

# పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని వోదుకూరు టిడిపి నాయకులు చంద్రు శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు.కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, రాంబాబు, జి మహేష్, ఎం ప్రకాష్, డి మురళి, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న

**తెదేపా రాష్ట్ర కార్యదర్శి,ఏపీటీడీసీ డైరెక్టర్**
**- కిల్లు వెంకట రమేష్ నాయుడు**





కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
జి.మాడుగుల: మండల కేంద్రంలో ఐసిడిఎస్ పీవో జి . సువర్ణ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఏపీ టీడీసీ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు సమాజంలో మహిళలు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అన్ని రంగాల్లో కూడా మహిళలకు ప్రత్యేకమైన స్థానం కేటాయించిందని దీనిని వినియోగించుకొని ముందుకు రావాలని తెలిపారు. ఉద్యోగ లక్ష్య సాధన తో పాటు రాజకీయ రంగాల్లో కూడా మహిళలకు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నేడు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన గుర్తింపు ఇచ్చిందని దీనిలో భాగంగా ఇటీవల కాలంలో ఆశ వర్కర్ల పనితీరును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ అనంతరం గ్రాడ్యుటీ తీసుకొచ్చినట్లు తెలిపారు. మండల అంగన్వాడి టీచర్స్ ప్రెసిడెంట్ జి మోదకొండమ్మ అంగన్వాడి టీచర్స్ యొక్క పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తుందని త్వరితగతిన సమస్యలు తీర్చడానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీలకు ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి కోట లక్ష్మణరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు



నాతవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చమ్మచం తా గ్రామంలో అడవి రాజులు బాగా పండు ఘనంగా జరిగింది ఈ లాస్ట్ శుక్రవారం కావడంతో రంగ రంగ వైభోగంగా జరిగింది ఈ పండక్కి డాన్స్ బేబీ డాన్స్ తో నాటకాలు డబ్బులు సౌండ్లతో ఊరేగింపులతో సంబరాలతో పండగ అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపించారు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు యూత్ ఆధ్వర్యం గ్రామస్తులు సహకారంతోలో డ్రోన్ కెమెరాలతో పండగని ఊరంతా డ్రోన్ తో చిత్రీకరించారు

# అనారోగ్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మృతి



కొయ్యురుజి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కొయ్యూరు మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా జెండా పట్టి పార్టీ కోసం కష్టపడిన వారిలో ఈయన ఒకరు లోకుల సోమగాంధీ శరభన్నపాలెం ( సెగ్మెంట్ ఎంపీటీసీ ) కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం జాయినింగ్ అయ్యారు, చికిత్స పొందుతూ ఈరోజు అనగా తెల్లవారుజామున రెండు గంటల సమయంలో తుది శ్వాస విడిచారు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టుగుల్లి భాగ్యలక్ష్మి ,జల్లి సుధాకర్ , (టి.డి.పి నాయకులు ఎమ్.వి.వి ప్రసాద్ , లోకుల కిరణ్ మాష్టారు, బడుగు రమేష్ సోమ గాంధీ పార్థివదేహాని కి పూల మాల వేసి సంతాపం తెలిపారు అనంతరం సోమ గాంధీ కుటుంబం సభ్యులు ల ను పరమార్శించారు.పార్టీ ఎదుగుదల కు ఎంతో ప్రాధాన్యం వహించిన సోమ గాంధీ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు .

# లారీబోల్తా ... తప్పిన ప్రమాదం

సామర్లకోట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



సామర్లకోట కాకినాడ రోడ్డు మాధవపట్నం సమీపన లారీ బోల్తా కొట్టిన సంఘటనలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.దీంతో సామర్లకోట కాకినాడ రోడ్డులో ట్రాపిక్ సమస్య ఏర్పడింది.ఈ ఘటనలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి.పోలీసులు తెలిపిన సమాచారం మేరకు విజయవాడ నుండి కాకినాడ డీమార్ట్ కు సరుకులు లోడుతో వెళ్తున్న లారీ సామర్లకోట మండలం మాధవపట్నం సమీపాన అదుపుతప్పి బోల్తా కొట్టిందన్నారు.గాయపడిన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రి తరలించారు.సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పోలీసు సిబ్బంది ట్రాఫిక్ ను క్రేన్ తో లారీను పక్కకు తప్పించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు

# కారు, బైక్ డీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి
## మరొక్కరికి త్రివర గాయాలు
### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా ఎస్సై పవన్ కుమార్



గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
కొత్తపల్లి గ్రామ శివారు శుక్రవారం జరిగిన కారు, బైక్ డీకొన్న ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందగా మరొక్కరికీ త్రివరంగా గాయాలైయ్యాయి. గోకవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో దాలిపాడు గ్రామం, వై.రామవరం మండలానికి చెందిన వలాల చిన్నబ్బాయి, (52 ) అనువారు అక్కడికక్కడే మృతిచెందగా, బైక్ పై వెనుక కూర్చున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రెడ్డి విజయ దుర్గ అను ఆమెకు బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు. మృతుడు గోకవరం లో కుటుంబంతో నివాసం ఉంటూ, జగ్గంపేట మండలం, గోవిందాపురం గ్రామంలో స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారని రోజులాగే తన మోటార్ సైకిల్ పై గోవిందాపురం వెళ్తూ, కొత్తపల్లి నందు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రెడ్డి విజయ దుర్గ, అనే ఆమెకు లిఫ్ట్ ఇచ్చారన్నారు .ఇద్దరు బైక్ పై వెళ్తుండగా, కొత్తపల్లి గ్రామ శివారు ఆదర్శ్ కాలేజీ వద్దకు వెళ్లేసరికి జగ్గంపేట నుండి కొత్తపల్లి వైపుగా వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కార్ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా, హారన్ కొట్టకుండా ఎదురుగా వచ్చి మృతుని బైక్ ను డికొట్టరన్నారు. బైక్ పై ఉన్న వలాల చిన్నబ్బాయి, వెనుక కూర్చున్న రెడ్డి విజయ దుర్గ ఇద్దరు రోడ్ పై పడిపోగా చిన్నబ్బాయి తలకు బలమైన గాయం అయ్యి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు, విజయ దుర్గకు బలమైన గాయాలు అవగా ఆమెను వైద్యం నిమిత్తం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించారు. దినిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు...

## పబ్లిక్ రూల్ వార్త కథనానికి

## స్పందించిన అధికారులు..

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మాడుగుల కేంద్రం జవ్వాది గెడ్డ శ్రీవిజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ముందు ఉన్న విద్యుత్ స్తంభంపై పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు అనే పబ్లిక్ రూల్ పేపరలో ఈనెల ఆరో తారీకు గురువారం ప్రచురితమైన శీర్షికకు అధికారులు స్పందించారు. దీంతో అధికారులు అక్కడ స్తంభం పరిస్థితిని పరిశీలించి ప్రమాదం వాటిల్లకుండా స్తంభం చుట్టు కాంక్రీట్ తో పిల్లర్ను వేసి స్తంభం పడిపోకుండా చర్యలు చేపట్టారు.అధికారులు స్పందించి స్తంభానికి మరమత్తులు చేపట్టడంతో ఆ పరిసర ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆలయానికి

# రూ. 1లక్ష విరాళం...

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మాడుగుల శ్రీదేవి ఆలయ గర్భగుడి పై భాగంలో నూతనంగా నిర్మిస్తున్న గోపురానికి అదే గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి జయలక్ష్మి కుమారుడు వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు దంపతులు ఆలయ గోపురం నిర్మాణానికి తన తల్లి చేతులు మీదుగా లక్ష వెయ్యి 116 రూపాయలను విరాళంగా ఆలయ కార్యదర్శి అన్నంనీడి ప్రసాదరావుకు అందించారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీనివాసరావు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు,ఆలయ అధ్యక్షులు ఎస్వి. కొండలరావు, పంచాయతీ వార్డు మెంబర్ ఎన్.కనకదుర్గ, రాఖీ శ్రీను, ఉగ్గిన వెంకట్రావు, మెకానిక్ ప్రసాద్, బత్తుల యల్లారావుతో పాటు మోటార్ యూనియన్ వర్కర్స్ పాల్గొన్నారు.

# మాడుగుల కేంద్రంలో విచ్చలవిడిగా

# గొలుసు దుకాణాలు....

**క్వార్టర్ బాటిల్ పై 50 నుంచి 70 రూపాయలు వరకు**

**అదనంగా అమ్మకాలు... ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్**

**స్టేషన్ సమీపంలో విక్రయాలు జరుగుతున్న-పట్టించుకోని శాఖ అధికారులు...**

**ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోని ప్రొహిబిషన్ -అండ్ ఎక్సైంజ్ అధికారులు...**

**ఈ విషయమే అడిగేందుకు - ప్రయత్నించగా అందుబాటులో లేని -ఎక్సైంజ్ సి ఐ ప్రసాద్..**

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మాడుగుల కేంద్రంలో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహణ విచ్చలవిడిగా సాగుతుంది. అయితే ప్రభుత్వం మద్యం దుకాణాల మినహాయిస్తే గొలుసు దుకాణాలు ఏర్పాటుకు ఎక్కడ ఆస్కారం లేకుండా ప్రొబిషన్ అండ్ ఎక్సైంజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ దాన్ని పెడచెవిని పెడుతున్న ఆ శాఖ అధికారులు గొలుసు దుకాణా దారులకు వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మాడుగుల ప్రొబిషన్ అండ్ ఎక్సైంజ్ స్టేషన్ కూశవిటూ దూరంలోనే గల జగ్గన్న చావిడి, రావిచెట్టు జంక్షన్, గవర వీధి, నెయ్యిల వీధి,బస్టాండ్ ఏరియా, హై స్కూల్ కాలనీలతో పాటు మండలంలో ఎం.కోడూరు, కాశీపురం, సత్యవరం, కింతలి కేజే పురం,జమ్మిదేవిపేట, వమ్మలి, జాలంపల్లి, వీరనారాయణం,వీరవిల్లి అగ్రహారం ఇలా ప్రతి గ్రామాల్లో కూడా మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసి అదనంగా క్వాటర్ బాటిల్ పై వసూలు చేస్తున్న ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం కాకుండా దానిపై పలువురు ఫిర్యాదులు చేసినప్పటికీ తిరిగి గొలుసు దుకాణదారులకు మేము వస్తున్నాం మీరు జాగ్రత్తగా ఉండండి అంటూ సమాచారం ఇచ్చి హడావిడి చేసే పరిస్థితి కారణంగా గొలుసు దుకాణదారులు రాజ్యమేలుతున్నారు. నిత్యం ఒక్కొక్క గ్రామంలో 200 వందల నుండి 500 వందల బాటిల్ వరకు విక్రయాలు సాగుతున్నాయి. వీటన్నిటికీ కారణం లైసెన్స్ దుకాణాలు కలిగిన మద్యం దుకాణాల నుండి గొలుసు దుకాణాలకు భారీ ఎత్తున మద్యం బాటల్లో సరఫరా చేయడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. గొలుసు దుకాణాలు నిర్వహణ జరగకుండా నియంత్రణ చేయవలసిన ప్రొఫెషన్ అండ్ ఎక్సైంజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఎప్పుడూ కూడా స్పందించి కేసులు నమోదు చేసే పరిస్థితి లేకుండా పోయింది. తన పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తి



అవుతుందని ఈ తలనొప్పులన్నీ నాకెందుకంటూ పలువురి ఫిర్యాదులు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించి గొలుసు దుకాణాలకు చెక్ పెట్టాలని కోరుతున్నారు.ఈ విషయమై ప్రొబిషన్ అండ్ ఎక్సైంజ్ సీఐ ప్రసాదను వివరణ కోరేందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించగా ఫోన్ కి స్పందించలేదు. దీనిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మాడుగుల కేంద్రంతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.....**

# .స్త్రీ శక్తిని మించిన శక్తిలేదని

## పలువురు ప్రశంసలు...

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



సృష్టిలో స్త్రీ శక్తిని మించిన శక్తి మరొకటి లేదని పలువురు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కరోజు ముందుగానే. శుక్రవారంసాయంత్రం మాడుగుల పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కుమారుడు రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి బండారు అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు అధ్యక్షత నిర్వహించగా మెడికల్ ఆఫీసర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పిల్లలకు మొట్టమొదటి గురువు తల్లి అని వారిని తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లి మీదే ఎంతో ఆధారపడి ఉంటుందన్నారు.తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా పిల్లలకు జన్మను తల్లి ఇస్తుందని మహిళలు విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొంకి అప్పారావు. పాల్గొన్నారు అనంతరం.మాజీ జెడ్పిటిసి పుప్పాల సరోజిని, మాజీ ఎంపీటీసీ వడ్డాది వరలక్ష్మి,జనసేన వీర మహిళ వీర సురేఖ,అడ్వకేట్ కరణం నూకరత్నం కళావతి,ఎంఈఓ బి దేవుడమ్మ,సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లేశ్వరి దేవి,ఏపీఎం సిహెచ్ అప్పల నరసమ్మ, హెడ్మర్స్ బి ప్రసన్న, ఉపాధ్యాయుని సునీత తో పాటు వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు విధులు నిర్వహిస్తున్న వంద మంది మహిళలకు సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బా మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జనసైనికులు గల్లా గణేష్,కొర్ని శంకర్,రాకేటి నూకరాజు,ధర్మిశెట్టి అప్పి తో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ గెవన్నను..

**సన్మానించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..**

**కార్యక్రమంలో పాల్గొన్న రామసముద్రం మండల వైసీపీ నాయకులు..**

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





వైఎస్ఆర్సిపి స్టేట్ జనరల్ సెక్రెటరీగా ఇటీవలే నియమతులైన గెవన్నను శుక్రవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. పుంగనూరులో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో రామసముద్రం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, నాయకులు విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ దొర, సర్పంచు సుబ్బారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామసముద్రం మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా గెవన్నకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. తనను సన్మానించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కు ఎప్పుడు రుణపడి ఉంటానని గెవన్న సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# పుంగనూరు మున్సిపల్

# వైఎస్ఆర్సిపి మాజీ ఇంచార్జ్..

**షరీఫ్ ను పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.**

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



పుంగనూరు మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి మాజీ ఇంచార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ ను శుక్రవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. షరీఫ్ కు రెండు రోజుల కిందట గుండెకు సంబంధించిన సమస్యతో మదనపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మదనపల్లికి చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షరీఫ్ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ రెడ్డి భాషను అడిగి తెలుసుకున్నారు. షరీఫ్ ఆరోగ్య పరిస్థితి బాగా ఉన్నట్లు డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డప్ప, మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్, పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీం భాష,వైసిపి నాయకులు ముజఫర్ అహ్మద్,బావ జాన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన.

## వైకాపా నూతన అధ్యక్షులు....






మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారక నా రెడ్డి స్వగృహంలో శుక్రవారం నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన అనుబంధ కమిటీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో, శాలవులతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఎంతో నమ్మకంతో ఈ పదవులు ఇవ్వడం జరిగిందని, కాబట్టి మీరందరూ ఆయా నాయకులను, కార్యకర్తలను, కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, రాంబాబు, రవి శేఖర్ రెడ్డి, రామనాథం, ఎంపీటీసీలు, చాంద్ బాషా, రఫీ, నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ భాష, నాయకులు, టంగుటూరి విశ్వనాథ్, కృష్ణారెడ్డి, కోనంగ శ్రీనివాసులు, కులదీప్ రెడ్డి, కుమార్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి ఎంపిడిఓ భానుప్రసాద్

రామసముద్రం



రామసముద్రం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బ%శీ%దీగా నిర్వహించాలని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. శుక్రవారం చెంబకూరు పంచాయతీలో జరుగుతున్న సర్వే తీరును ఎంపిడిఓ పరిశీలించారు. సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి సచివాలయం సిబ్బంది చేస్తున్న సర్వేప్రక్రియను పర్యవేక్షించారు ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ భానుప్రసాద్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు, రేపు జరిగే శ్రీ సిగేరేశ్వర స్వామి, శ్రీ భత్తేశ్వర స్వామి... శ్రీ భీరేశ్వర స్వామి, శ్రీ ఉజ్జనేశ్వర స్వామి దేవర ఉత్సవాలను..

# విజయవంతం చేయండి..

## పెద్దకురప్పల్లి ఎంపీటీసీ రెడ్డప్ప వినతి..



మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కురబల ఆరాధ్య దైవమైన శ్రీ సిగేరేశ్వర స్వామి, శ్రీ భత్తేశ్వర స్వామి, శ్రీ బీరేశ్వర స్వామి, శ్రీ ఉజ్జనేశ్వర స్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీటీసీ రెడ్డప్ప విన్నవించారు. ఈ మేరకు మదనపల్లెలో ఈ దేవరలను విజయవంతం చేయాలని కోరుతూ రెడ్డప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామసముద్రం మండలం, పెద్దకురప్పల్లె పంచాయతీ, మట్లవారిపల్లిలో వెలసి ఉన్న శ్రీ సిగేరేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నాలుగు రోజులపాటు వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. శనివారం గురుపూజ, ఎద్దు పూజ, రాత్రి 7 గంటలకు ప్రాకోత్సవం, 9న ఉదయం 9 గంటలకు కళ్యాణోత్సవం మధ్యాహ్నం 2 గంటలకు నుండి 4 గంటల వరకు భక్తాదుల తలపై టెంకాయ ప్రమాణము జరుగుతుందని చెప్పారు. రాత్రి 7 గంటలకు దీపారాధన నిర్వహించి దేవరలను ముగింపు చేయనున్నట్లు ఎంపీటీసీ రెడ్డప్ప పేర్కొన్నారు. ఆదివారం జరిగే ఈ మహా ఉత్సవానికి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ దేవరలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు రానున్నట్లు చెప్పారు. కురబ కులస్తులకు ఈ దేవరలు ఎంతో మహిమంగా, పవిత్రంగా భావించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ అసోసియేషన్ ప్రారంభం..

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల.**

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. కృష్ణవేణి...**

**వివరాలు తెలియజేసిన ప్రిన్సిపల్ డాక్టర్ డి. రమణారెడ్డి.**

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అంగళ్లకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు ఉపయోగపడేటట్లు వీ లీడ్స్ అసోసియేషన్ ని శుక్రవారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. కృష్ణవేణి ముఖ్య అతిథులుగా పాల్గొని అసోసియేషన్ ని ప్రారంభించారు, తరువాత కృష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుతం చాలామంది విద్యార్థులు ఎంబీఏ అనేది పేరు పక్కన ఉంటే చాలు అని చదువుతున్నారు, కానీ ఎంబీఏ వలన ఎన్నో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న సామర్థ్యాన్ని బయటకు తీసి ఎదగాలని సూచించారు. తర్వాత ఎంబీఏ హెచ్ఓడి డా. జి. ఎల్. మీనా మాట్లాడుతూ విలీడ్స్ అసోసియేషన్ నందు చాలా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని వారి ద్వారా వివిధ హెచ్ ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. రమణా రెడ్డి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు, అధ్యాపకులను అసోసియేషన్ ప్రారంభించినందుకు అభినందించి, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉద్యోగాల వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లను..

## మర్యాదపూర్వకంగా కలిసిన

## తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్..

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లను తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడుని, మంత్రి నారా లోకేష్ లకు జి శంకర్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధి పైన చర్చించారు. నియోజకవర్గంలో టిడిపి బలోపేతం పైన చర్చించారు. ముఖ్యమంత్రిని, మంత్రి నారా లోకేష్ ను మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ కలవడంతో నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది. క్రియాశీల రాజకీయాల్లో మళ్లీ శంకర్ యాదవ్ యాక్టివ్ అవుతారని చర్చ జరుగుతుంది.

# గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న..

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, మలకాటి పల్లె గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హాజరై బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుతో కలిసి గంగమ్మ తల్లి అమ్మవారిని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు ఆయన స్వీకరించారు. అక్కడే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక హరిత రెస్టారెంట్ నందు టిడిపి





నాయకులు కార్యకర్తలు చమర్తికి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, మండల నాయకులు కుమారి శివారెడ్డి, సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, కాంట్రాక్టర్ రమణ, రాచపల్లి సురేష్ రాజు, శ్రీనివాసరాజు, ఒంటిమిట్ట హరినాథ్ రెడ్డి, కుడుములూరు రమణ, మామిళ్ళ శ్రీహరి, చింత గింజల సుబ్రహ్మణ్యం బోడిచర్ల శ్రీనివాసులు, అరవ లక్ష్మీ రెడ్డి, మౌలాలి, డాక్టర్ శివకుమార్, చెరువు



సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి, పసుపులేటి రమణ, నల్లగొండు గంగిరెడ్డి, సీతాపురం రాజా, శంకర్, అద్దాల చెన్నయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా కనకరాజు సూరి ప్రమాణ స్వీకారం

## ఆనందోత్సవాల్లో కనకరాజు సూరి వర్గం

## క్షత్రియుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## చైర్మన్ కనకరాజు సూరి.





ఉండి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా డిఎన్ఆర్ కాలేజీ పాలకవర్గ మాజీ కార్యదర్శి,జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, సీనియర్ నాయకుడు వేగేశ్న వెంకట సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి) శుక్రవారం విజయవాడలో క్షత్రియ కార్పొరేషన్ కార్యాలయంలో సంస్థ ఎండి మహేశ్వర్ రెడ్డి కనకరాజు సూరి చేత ప్రమాణం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి మాట్లాడుతూ రాష్ట్రంలో వెనకబడిన క్షత్రియ వర్గానికి తాను అండదండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం క్షత్రియుల అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన అన్నారు. క్షత్రియ వర్గంలో ఆర్థికంగా వెనకబడిన వారిని ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకుంటామని రాష్ట్రంలో క్షత్రియులందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి వారి అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేసే విధంగా తాను చూస్తానని ఆయన తెలియజేశారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా తాను పనిచేస్తానని ప్రభుత్వ పథకాలను క్షత్రియులకు చేరువ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం డైరెక్టర్లుగా పెరిచెర్ల వెంకట శ్రీనివాసరాజు(సుభాష్ ), అద్దేపల్లి ప్రతాప్ రాజు, భూపతి రాజు శ్రీకృష్ణ వర్మ, చేకూరి వెంకటరామరాజు, జయప్రకాష్ నారాయణ రాజు దంతులూరి, మంతెన సత్యనారాయణ రాజు, పొత్తూరి కృష్ణంరాజు, ఇందుకూరి రామకృష్ణంరాజు,వెంకటసత్యనారాయణరాజు, యరకరాజు సత్యహరిహరరాజు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా కనకరాజు సూరి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆయన వర్గం ఆనందోత్సవాల్లో మునిగి తేలుతుంది ఆయనకు చైర్మన్ పదవి రావడం తమకెంతో ఆనందంగా ఉందని జనసేన పార్టీ బలోపేతానికి కనకరాజు సూరి మరింత కష్టపడి పనిచేస్తారని ఆయనతోనే తాము నడుస్తామని వారు తెలియజేశారు. కనకరాజు సూరికి క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రావడానికి ప్రధాన కారణమైన జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తామంతా రుణపడి ఉంటామని వారు అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

ఉండి::( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు మానవత్వం చూపవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లయన్ సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. శుక్రవారం ఉండి పెదపెటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో తో ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బురగ జ్యోతి, వెంకట రత్నం కుటుంబానికి ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, కొంత నగదు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వర్గీయ పెన్మెత్స కృష్ణంరాజు కుమారుడు ఆంజనేయరాజు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయనను లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అభినందించారు.. ఈ సందర్భంగా క్లబ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు సాటి మనిషిని ఆదుకోవడం నిజమైన మానవత్వం అనిపించుకుంటుంది అన్నారు. మాజీ క్లబ్ అధ్యక్షురాలు ముదునూరి విజయ, క్లబ్ అడ్మి న్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ ఇలాంటి సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పాలతీర్థపు నరసింగరావు, డి సి కన్నెగంటి రూత్ కళ, భూపతిరాజు హరనాధ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ డి.ఆర్.స్వర్ణ లతకు "విశిష్ట మహిళా సేవా పురస్కారం"

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



భీమవరంలో కృప అండ్ సహాయ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ-2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం "గౌరవ మహిళా పురస్కారం " డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సాంస్కృతిక వికాస్ భవనం భీమవరం లో కృప %ు% సహాయ సొసైటీ ఆధ్వర్యంలో విస్సాకోడేరు సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ డి.ఆర్ స్వర్ణలతకు "విశిష్ట మహిళా సేవా పురస్కారం" ను గౌరవ అతిథి గౌరవనీయులు కె.కృష్ణవేణి చేతుల మీదుగా డాక్టర్ స్వర్ణలతకు అందజేసి మహిళలంతా ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అతిథి కృష్ణవేణి మాట్లాడుతూ స్వర్ణలత చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారం అందజేయడం జరిగిందని ఆమె మరిన్ని సేవలు చేయాలని తాను కోరుకుంటున్నాను అని ఆమె తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా రాణించాలని ఆమె కోరారు. నేడు ప్రపంచం అంత మహిళా శక్తి వైపు చూస్తుందని మహిళలు అందుకు తగ్గట్లుగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ మహిళ పురస్కారం అందజేసిన కృప అండ్ సహాయ సొసైటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని సమాజంలో వెనకబడిన మహిళల అభివృద్ధికి తాను మరింత కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించిన నాడే మహిళా శక్తి ఈ ప్రపంచానికి తెలుస్తుందని విద్య,సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు మరింత ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ. ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయవాడ వారు తోపాటు మహిళలు, అధికారుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

## అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా జిల్లాలో మహిళలకు శుభాకాంక్షలు, బాలికలకు శుభాశీస్సులు

## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి

భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





మహిళ అభివృద్ధి చెందితే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని, బాలికలు విద్యలో రాణించడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బివి రాజు పార్కు – డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన సంస్కృతిక వికాస కేంద్ర భవనంలో సహాయ సొసైటీ నిర్వాహకులు జిల్లెళ్ళ సత్య సుధామ, కృపానివాస్ సోషల్ సెర్వీసెస్ నిర్వహకురాలు మైలాబత్తుల జ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం ఒకరోజు ముందుగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాతి, సమాజం, కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో విజయకేతనం ఎగురువేస్తారని అన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ %ు% చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్, అఖిలభారత శరీర అవయవదాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు గూడూరు సీతామాలక్ష్మి సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయమని తెలిపారు. సమాజానికి మంచి సేవలు అందిస్తున్న సీతా మహాలక్ష్మికి సన్మానం చేయుట ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని, స్వీయ ఆత్మ రక్షణపై దృష్టి పెట్టడమే కాకుండా భద్రత, రక్షణ గురించి అవగాహన పెంపొదించు కోవాలని సూచించారు. మహిళలు, బాలికలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుని, బలంతో పాటు చురుకుదనం పెంపొందించు కోవడం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సమర్ధ వంతంగా ఎలా స్పందించాలో నేర్చుకోవాలని తెలిపారు. ఎన్నో చట్టాలు, హెల్ప్ లైన్ లు అందుబాటులో ఉన్నాయని, వాటి వివరాలు తెలుసుకోవాలన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆడపిల్లలు ఆత్మరక్షణ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చు కోవాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. ప్రతి సమస్యని ఒంటరిగా ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఏ విధంగా ఆత్మస్థైర్యంతో ఉండాలో తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు గురించి ప్రణాళిక అమలు చేయటంలో భాగంగా చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చి మహిళలు, బాలికలుపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మహిళలు, బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్య వంతమైన జీవితాలను గడపాలని తెలిపారు. బాలికలు వారు కోరుకున్న చదువులు, ఆరోగ్యంతో పాటు రక్షణ కల్పిస్తే నవసమాజ నిర్మాణానికి పునాది పడుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. అనంతరం నిర్వాహకులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్సి కార్పోరేషన్ జనరల్ మేనేజరు కె.సత్యవేణి, సహాయ సొసైటీ నిర్వాహకులు జిల్లెళ్ళ సత్య సుధామ, కృపానివాస్ సోషల్ సెర్వీసెస్ నిర్వహకురాలు మైలాబత్తుల జ్యోతి, సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి, దాసి సౌజన్య, జెస్టాన్లీ శోభితా, యం.ఆలిస్ మేరీ, కటికతల జయమణి, కుసుమ విజయ కుమారి మైలాబత్తుల విజయ కుమార్, ఎక్కువ సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుభి



హనుమాన్ జంక్షన్( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్ లో విజయ ఢంకా మోగించారు. ఏలూరు కేంద్రంగా జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్ వివిధ కేటగిరీల్లో అత్యున్నతమైన ర్యాంకులు సాధించి, ఏ పోటీ పరీక్షల్లోనైనా తమకు ఎవరు సాటి రాలేరని మరోసారి రుజువు చేశారు. ఇటీవల కాలంలో నిర్వహించిన క్యాట్ లెవెల్ -2 ఎగ్జామ్స్ లో హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల నుండి, మ్యాట్ లో 19 మంది, ప్యాట్ లో 21 మంది, చాట్ లో 26 మంది, విద్యార్థులు ర్యాంకులు సాధించి, మొత్తం 66 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్-2 ఎగ్జామ్ లో ఎంపికయ్యారు. వీరిలో డి.పవన్ రూ.3000/- పి.రిషిసాయి జయ భరత్ రూ.1000/- వై.తారక రామ్ రూ.1000/- సి. విగ్నేష్ రూ. 1000/- యు.తనూజ్ కుమార్ రూ. 1000/- ఆర్. హర్షిత రూ. 1000/- నగదు బహుమతులను గెలుచుకున్నారు. 32 మంది మెరిట్ సర్టిఫికెట్ లను, 34మంది మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ లను సాధించారు. ఎంపికయ్యిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం. పార్ధసారథి, రీజనల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్ గారు,అకడమిక్ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు గారు,%ూ%.0 రమణ గారు, డీన్ మౌలాలి గారు , సి బ్యాచ్ ఇంచార్జ్ మురళి గారు, క్యాట్ ఒలంపియాడ్ ఇంచార్జ్ ఎం.కుమార్ గారు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# శశి ఇన్స్టిట్యూట్లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

తాడేపల్లిగూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ లో వార్షిక క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం డీఎస్పీ శ్రీ ఏ. విశ్వనాథ్ ముఖ్య అతిథిగా, తాడేపల్లిగూడెం సీఐ శ్రీ సుబ్రహ్మణ్యంగౌరవ అతిథిగా హాజరయ్యారు. క్రీడల ప్రాముఖ్యతపై మాట్లాడిన డీఎస్పీ శ్రీ ఏ. విశ్వనాథ్ , క్రీడలు మన దైనందిన జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, సమూహ ప్రేరణ వంటి విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్, డీన్ %ు% స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ శేఖర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా కొనసాగింది.

# జీవ కణాల అభివృద్ధే 3డి బయో ప్రింటింగ్

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జీవ కణాల అభివృద్ధే 3డి బయో ప్రింటింగ్ అని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. నిట్ లోని బయో టెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్, నెక్స్ట్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ సౌజన్యంతో నెక్స్ట్ జెన్ బైఫాబ్రికేషన్ ఇన్నోవేషన్స్ ఇన్ 3డి బయో ప్రింటింగ్ అండ్ ఫంక్షనల్ బయో మెటీరియల్స్ అనే అంశంపై విద్యార్థులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ 3డి బయో ప్రింటింగ్ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. దెబ్బతిన్న శరీర అవయవాలను ప్రయోగశాలలో మళ్ళీ కొత్తగా సృష్టించేందుకు ఈ సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో అనుభవజ్ఞులైన పలువురు నిపుణులు ఎన్నో కొత్త విషయాలను చెప్పారని, విద్యార్థులు వాటిపై దృష్టిసారించి భవిష్యత్తును



ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని వివరించారు. బయో ఇంజనీరింగ్ , కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు డాక్టర్ సుదర్శన దీప, డాక్టర్ వినోత్ కుమార్ రాజా మాట్లాడుతూ 3డీ బయో ప్రింటింగ్ ప్రాధాన్యత, వాటి రకాలు, ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఆచార్యులు డాక్టర్ శారదా ప్రసన్న మాలిక్, డాక్టర్ వందన కుమారి కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ జగన్ మోహనరావు, డాక్టర్ గౌహరి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఎటువంటి ఆక్రమణలు జరగలేదు

ఉండి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఉండి మండలం చినపుల్లేరు గ్రామంలోని చినపేట సమీపంలో కొందరు వ్యక్తులు పరిసరాలను శుభ్రం చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు స్థల యజమానులు ప్రభుత్వ తరపున కొలతలు కోరగా గ్రామ రెవిన్యూ అధికారి దాసు, గ్రామ సర్వేయర్ ఆధ్వర్యంలో కొలతలు నిర్వహించడం జరిగిందని సదరు వ్యక్తులు ఎటువంటి ఆక్రమణలకు పాల్పడలేదని జిరాయితీ భూమి కొలతలు రెవిన్యూ రికార్డులు ప్రకారం సక్రమంగా ఉన్నావని వీఆర్వో దాసు తెలియజేశారు. స్థానికులకు కొలతలపై అనుమానం ఉంటే జిల్లా సర్వేయర్ వారికి వినతి పత్రం సమర్పించవచ్చునని వారన్నారు స్థానికులు తెలియజేస్తున్నట్లు అక్కడ ఎటువంటి నడకపుంత లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చినపుల్లేరు ఉప సర్పంచ్ బొర్రా సువర్ణరాజు, పెనుమచ్చ రామకృష్ణంరాజు, మాలల చైతన్య మహాసేన జిల్లా అధ్యక్షుడు కోనాల యోసేపు (ఏసు) రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్ సిబ్బంది గ్రామస్తులు స్థానికులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వరకు ఏటిగట్టు రోడ్డు మార్గాన్ని ప్రజల సౌకర్యార్థం బాగుచేయాలి

## రాజానగరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి

సీతానగరం:- ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండల కేంద్రం స్వర్ణాంధ్ర ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో రాజానగరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి మాట్లాడుతూ రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం గ్రామం వరకు ప్రస్తుతము ఉన్న రోడ్డు మార్గం కాకుండా అఖండ గోదావరి వెంబడి ఉన్న ఏటిగట్టు రోడ్డు మార్గం ఉందని 1953 సంవత్సరములో కాటవరం వద్ద ఉధృత గోదావరికి వలన గండి పడుట వలన ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డు నిర్మాణము జరిగినదని ఆయన అన్నారు. గతంలో సీతానగరం మండల వాసులకు ఏటిగట్టు రోడ్డు మార్గము ప్రధాన మార్గముగా ఉండేదని ప్రస్తుతము ఉన్నటువంటి రోడ్డుకు ప్రత్యామ్నాయంగా పాత ఏటిగట్టు రోడ్డు మార్గమును పటిష్టపరచి సిమెంటు లేదా తారురోడ్డుగా వేయుట వలన గోదావరి వెంబడి తూర్పువైపున పోలవరము వెళ్ళుటకు మరియు ఒక పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చెందుటయే కాకుండా ప్రస్తుతము ఉన్న సీతానగరం నుండి రాజమహేంద్రవరం రోడ్డుకు ప్రత్యామ్నాయంగానూ మండల ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఏటిగట్టును తారు రోడ్డు లేదా సిమెంటు రోడ్డుగా వేయడం వలన అఖండ గోదావరి ఉధృతంగా ప్రవహించినప్పుడు ఏటిగట్టుకు పరిరక్షణగాను మరియు ఏటిగట్టు ధ్వంసానికి అలాగే ఆక్రమణలకు గురికాకుండా ఉంటుందని ఆయన అన్నారు. దీని వలన దేశంలోనే ఒక అత్యంత సుందరమైన పర్యాటక కేంద్రముగా మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధముగా రాబోయే పుష్కరాలకు కూడా భక్తులు ఈ మార్గము గుండా వెళ్ళి పవిత్రస్నానాన్ని ఆచరించుటకు అనుకూలముగా ఉంటుందని అన్నారు. రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణమునకు తగు నిధులు కేటాయించుటకు





రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురందరేశ్వరికి మరియు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి తగిన వినతి పత్రాలను అందిస్తానని వీరన్న చౌదరి అన్నారు. అనంతరం వెల్లంపేట గ్రామానికి చెందిన దనమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా నీరుకొండ వీరన్న చౌదరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,బిజెపి మండల నాయకులు మద్దాల కొండలరావు,ఓబిసి మండల అధ్యక్షుడు దాసరి సుబ్బారావు,బిజెపి మండల అధికార ప్రతినిధి సాంబేలపు బాలయోగి,ఖండవల్లి సాయి,కాంద్రేగుల సూర్య ప్రకాష్ రావు,మండల బిజెపి జనరల్ సెక్రెటరీ నాళం లక్ష్మణ్,కరోతి లక్ష్మి, మండల మాజీ అధ్యక్షుడు గూడపాటి జయరాం, తెలుగు మహిళ కోంద్రపు నాగమణి పోసియ్య,కోట కృష్ణకుమారి,వర్రి వీరబాబు,జనసేన వీర మహిళ సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి 8వ కళ్యాణ మహోత్సవములు

రాజమహేంద్రవరం రూరల్( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



రాజమహేంద్రవరం రూరల్,చాగలనాడు తిరుమల క్షేత్రం రాయుడుపాకలుశ్రీవారి వార్షిక ఎనిమిదవ కళ్యాణ బ్రహ్మోత్సవములు 5వ రోజు స్వామివారికి చక్రస్నానము సాయంత్రం 8 గంటలకి యాజమాన్య దంపతులు వెంకన్న బాబు లక్ష్మీదేవి అమ్మిరాజు సూర్య దేవ కుమారి ఆలయ అర్చకులు గోవర్ధనం గణేష్ ఆచార్యులు, వేద పండితులు భక్తజన సందోహం మధ్య వైభవంగా ద్వాదశ ప్రదక్షిణములు జరిగినవి. అనంతరం అత్యంత విశేషంగా పవళింపు సేవ కార్యక్రమంతో బ్రహ్మోత్సవములు వైభవంగా ముగిసినవి స్వామి వారి దేవాలయం అంతా గోవిందా గోవిందా నాము స్వరాలతో ఆలయం ప్రాగణమంతా మారుమొరోగుతుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

# పిఠాపురం లో ఈనెల 14వ తేదీన జరుగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే బత్తుల

## రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల

రాజానగరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



కోరుకొండ మార్చి 7వా తేదీ రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ ఆత్మీయ సమావేశం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ నందు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పిఠాపురంలోని చిత్రాడలో మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఎంతో ఆదరణ ఉందని,ఈ ఆదరణ అంతా మన అధినేత పవన్ కళ్యాణ్ గారి వల్లే సాధ్యమైందన్నారు.. ఆ స్థాయిని మనమందరం మరింత పెంచే విధంగా ప్రతి జనసైనికుడు మెలగాలని ఆయన ఆకాంక్షించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే జనసేన పార్టీని స్థాపించి, నేడు ప్రజల సమస్యలను తీర్చే స్థాయికి ఎదిగారన్నారు. జనసేన పార్టీ దశాబ్దం పాటు ఎన్నో కష్టనష్టాలను భరించి, ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందని తెలియజేశారు. పిఠాపురంలో జరిగే ఈ ఆవిర్భావ దినోత్సవానికి రాజానగరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు పాల్గొని ఈ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను జనశ్రేణులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారి భూ సేకరణ వేగవంతం చేయండి

భీమవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆకివీడు - దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 కు భూ సేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 భూ సేకరణకు సంబంధించిన వర్గీకరణ విషయంలో ఎన్ హెచ్-165 ఎలైన్మెంటుకు ఇవ్వవలసిన 3-ఏ భాగంగా భూమి వర్గీకరణ విషయంలో రెవెన్యూ రికార్డులను ఆధునికరించి, సంబంధిత



నోటిఫికేషన్ దరిమెల భూమిని పరిశీలించాలన్నారు. ఈ భూమిలో ఉన్న కట్టడాలు, భూములు, చెట్లు, తదితరాలకు సంబంధించి వీడియోలు, ఫోటోలుతో కూడిన నిర్దిష్ట సమాచారాన్ని రికార్డు చేసుకోవాలన్నారు. 3-ఏ నోటిఫికేషన్ పబ్లికేషన్ తదుపరి ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు మరియు పబ్లికేషన్ చేసిన ధ్రువపత్రములును కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండు ఎక్విజిషన్ కు అందజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సదస్సుకు ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సంజీవ నాయుడు, భూ సేకరణ అధికారి జె.శివ శ్రీనివాసు, జిల్లా రిజిస్ట్రారు ఎల్.వెంకటేశ్వర్లు, జిల్లాసర్వే అధికారి కె.జాషువా, జిల్లా కలెక్టరేటు ల్యాండు సెక్షన్ సూపర్డెంటు సి.హెచ్. రవికుమార్, డిప్యూటీ తహశీల్దారు జి.కళ్యాణి, ఎన్ హెచ్ 165 పరిధిలోని ఏడు మండలాలు తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, సబ్ రిజిస్టార్లు, తదితరులు పాల్గొన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.